# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

*29 - యేసు చిన్నబిడ్డలను ప్రేమించును*

(JESUS LOVES LITTLE CHILDREN)



సమర్పించినవారు

**బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి**

**Bible Stories for Children to Read and Color**

*29 - యేసు చిన్నబిడ్డలను ప్రేమించును*

(JESUS LOVES LITTLE CHILDREN)



## 29 - యేసు చిన్నబిడ్డలను ప్రేమించును (JESUS LOVES LITTLE CHILDREN)

*మత్తయి 19:13-15*

ఒక దినము కొంతమంది తల్లులు తమ బిడ్డలను యేసునొద్దకు తీసుకొనివచ్చిరి. యేసు తమ బిడ్డలను ఆశీర్వదించాలని వారు కోరిరి. యేసుకు ఆ చిన్నబిడ్డలను ఆశీర్వదించే సమయము లేదని శిష్యులు తలంచిరిగాని యేసు చిన్నబిడ్డలను బహుగా ప్రేమించిన విషయమును వారు మరిచిపోయినారు. అప్పుడు యేసు తన శిష్యులయొద్దకు వచ్చి చిన్నబిడ్డల యెడల అటువంటి మాటలు ఎప్పుడు మాట్లాడవద్దని వారికి చెప్పినాడు. చిన్నబిడ్డలు తనతో ఉండాలని ఆయన కోరుకొనుచున్నాడు. ఆయన పెద్దవారికొరకు మాత్రమేకాకుండా చిన్నబిడ్డలకొరకు కూడా మరణించాడు. యేసు ఈవిధముగా చెప్పుచున్నాడు. "చిన్నబిడ్డలను అటంకపరచక వారిని నాయొద్దకు రానియ్యుడి, పరలోక రాజ్యము ఈలాటివారిది."

యేసు చిన్నబిడ్డలను తన దగ్గరకు తీసుకొని వారిపై తన చేతులుంచి ఆశీర్వదించే దృశ్యము ఎంత మనోహరమైనదో కదా!

ప్రార్థన

ప్రియమైన యేసు! మా మీది నీకున్న స్థిరమైన ప్రేమకొరకును, మేము ప్రార్థించినప్పుడు నీవు వినుచున్నందులకును, నీకు వందనములు. ఆమేన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

కీర్తనలు 8:2 "శిశువులైన మరియు చంటి పిల్లలయొక్క నోటి స్తుతులను నీవు అందుకొనుచున్నావు."

# బైబిల్ లోని జీవులు

## ఆడ సింహము



ఆడసింహము తన పిల్లలను కాపాడుకొనుటలో ఏమాత్రము భయపడదు. అంతేకాకుండా అది తన పిల్లలకు నేర్పుటయందును వాటిని పోషించుటయందును ఎంతో ప్రేమను ఒర్పును చూపుచుండును.

యేసు చిన్నబిడ్డలను ప్రేమించి తన యొద్దకు వచ్చుచున్న బిడ్డలను ఆటంక పరచువానిని ఏమాత్రము సహింపడు. దీనిని బట్టి చిన్న బిడ్డలు దేవునికి ఎంత ప్రత్యేకమైనవారో తెలియుచున్నది గదా!

18 ఆ తర్వాత శిష్యులు యేసు దగ్గరకు వచ్చి,
"మరి దేవుని రాజ్యంలో అందరి కన్నా గొప్ప
వాడెవరు?" అని అడిగారు.
2యేసు ఒక చిన్న పిల్లవాణ్ణి దగ్గరకురమ్మని పిలిచి
అతణ్ణి వాళ్ళ మధ్య నిలుచో బెట్టి ఈ విధంగా అన్నాడు:
3"ఇది సత్యం. మీరు మారి, మీ హృదయాల్లో చిన్న
పిల్లల్లా ఉండకపోతే దేవుని రాజ్యంలో ప్రవేశించ లేరు.
4అందువల్ల ఈ చిన్నపిల్లవానిలో ఉన్న వినయాన్ని
అలవర్చు కున్నవాడు దేవుని రాజ్యంలో అందరికన్నా
గొప్ప వానిగా పరిగణింప బడతాడు.
5"అంతేకాక ఇలాంటి చిన్నపిల్లల్లో ఒకనికి నా పేరిట
స్వాగత మిచ్చిన వాణ్ణి నాకు స్వాగత మిచ్చిన వానిగా
నేను పరిగణిస్తాను. 6కాని నన్ను విశ్వసించే ఈ చిన్న
పిల్లల్లో ఎవరైనా పాపం చేయటానికి కారకుడవటం
కన్నా, మెడకు తిరుగటి రాయి కట్టబడి లోతై సము
ద్రంలో పడవేయబడటం మేలు.